శ్రీ జనార్దన శతకము.

గ్రంథకర్త:—
తులసీదాస్.

ఓమ్ తత్ సత్.

శ్రీ జనార్దన శతకము.

ఇది

శ్రీయఃపతిదాసశిఖామణియగు శ్రీమత్ బిరుద

విశిష్టాద్వైతప్రవక్త తులసీదాస విరచితము.

కోవులదిన్నె, గద్వాల్ సంస్థానము.

చిత్తూరు శ్రీ వేదవ్యాస ముద్రాక్షరశాలయందు ముద్రితము.

1917

MAD

ఓం తత్ సత్

శ్రీ జనార్దన శతకము.

ఉ॥ శ్రీ సతివక్షమందు నివ ♦ సింప మహార్ణవమధ్యమందు శే
షాసనుడై నినున్ననిమి ♦ షాదిమహామునిబృందమెల్ల నీ
దాసులమంచు కేల్మొగిచి ♦ దాశరథీభజియింతృగాడే నా
దోసములెల్లబాపు ఖర ♦ దూషణమర్దన యో జనార్దన. ౧

ఉ॥ ముందు నవిఘ్నమస్తు యని ♦ మోదకహస్తు భజించి బ్రంహకు
వందనముల్దలంచి తల ♦ వాకిటనుండెడువాణి గొల్చి గో
విందుడ పద్యముల్శతక ♦ మింపుగ జెప్పితి విన్నవారలే
తొందరలేనివారు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౨

ఉ॥ చిన్నతనంబు చిత్రమిది ♦ చింత నొకింతయులేక తల్లి తో
చన్నుకు పోరుబెట్టితిని ♦ చన్గుడిపించియు నాడుకొమ్మనన్
మన్నులు గుప్పజేసితిని ♦ మంచిదికాదని కాలరాచితం
దున్నవినోద మేమొ ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. 3

ఉ॥ పుట్టిన మూడొయబ్దమున ♦ పూజ్యుని నంపితి పుణ్యలోకమున్
పట్టిగదన్న యంచు పతి ♦ పావనమౌనటు బెంచె తల్లియున్
పొట్టితనంబు నందెకడు ♦ పోకిరి నైచదువంగలేక నిం
దొట్టిగ వ్రాసినాడ ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౪

చ॥ బడికని యంపపొత్తములు ♦ బట్టనుగట్టితి చంకబెట్టితిన్
నడుమనె బారవైచితిని ♦ నావయసుండెడు సంగడీంద్రతో
చెడుగుడు జిల్లగోడెలును ♦ చెండ్లను! దాగురు మూతలాడుచున్
గుడుకనిపించుకుంటి ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౫

ఉ॥ ముక్కిడు గిచ్చియున్కనుల ♦ ముచ్చియు నింకొకటీర ముచ్చియున్
టక్కరి టొక్కులాటలు న ♦ డావుగొల్పెదు గోటయాటలున్
గుక్కితొ గల్లెకల్లయన ♦ గూడినయాటలునాడు బాల్యమం
దొక్కటెచింతలేదు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౬

చ॥ ఇతరులుగాల్చు చుట్టలను ♦ నింపుగగూర్చుక దాచినుంచుకన్
నతిముదమార ద్రావుచును ♦ నాటలనాడగనందరేకమై
జతలనుగట్టి బొంగ్రముల ♦ జాలెలు జుట్టుదినాలు జూచిరన్
తుతుయనబుద్ధిబుట్టె ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౭

ఉ॥ ముండలు జారపుత్రులును ♦ ముక్కలు గుట్టనియాలపోతులున్
రెండొకటేవిధంబ నెడు ♦ రీతినిదప్పని యట్టివాడనై
నుండితి కొంతకాలమిపు ♦ డుండితి నీపదభక్తి చేత నా
దుండగముల్ క్షమింపు ఖర ♦ దూషణమర్దన యోజనార్దన. ౮

చ॥ కుడువగ నొక్కపూటకును ♦ కూడొకపట్టెడు లేకపొట్టనుఁ
గడిపితి కొంతకాలమును ♦ గట్టను గుడ్డలు లేక గోచియుఁ
బెడితిని జోలచంకనిడి ♦ బిచ్చమునెత్తితి నీవుమాత్రముఁ
దుడుతువె సంచితంబు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౯

ఉ॥ పిల్లల నెల్లగూర్చుకొని ♦ ప్రేమతో విద్యలునేర్పి రొక్కముఁ
బల్లెల నుండువారలతో ♦ పాతికనర్ధము నంత కెక్కుడుఁ
మెల్లన సంగ్రహించుకొని ♦ మేనుకు పోషణజేసితింతకుఁ
దొల్లిటి సంచితంబు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౦

ఉ॥ ఆడితి పేకయాటలను ♦ నర్థముపీడితి వారకాంతలఁ
గూడితి జారచోరుడన ♦ గూడితి నన్నియుజూచివీడితిఁ
పాడితి నీదుపాటలను ♦ భక్తులగూడితి భాగ్యమంటినన్
దోడుకొవేడుకుంటి ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౧

చ॥ పరులను దూరుకొంటినను ♦ పాముకులెల్లరు దూరవింటిని
కఠిననుగంటి సత్కవిత ♦ కల్పితమెప్పుడు నేర్చుకుంటి నీ
చరితమె బల్కుచుంటితర ♦ శాస్త్రముకావ్యము బల్కనంటినా
దురితము బాపుమంటి ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౨

ఉ॥ చేసిన చేష్టలన్నియు వ ♦ చింపక నేనొక పెద్దనంచు నిన్
మోసము జేయుటొప్పదని ♦ ముందు రచించియునొప్పజెప్పితిన్
గాసిల బెట్టకీవిపుడు ♦ గాదనియైనను జ్ఞానమిచ్చి నా
దోసములన్ హరింపు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౩

చ॥ కలువల రేడునీ మొగము ♦ కన్నుల గాముల రేడటన్న నో
వలపలి నేత్రమానటు న ♦ వారితవిక్రమ తేజతార్క్ష్యుడా
చిలువల రేడు పానుపట ♦ శ్రీహరి నిన్ గనశక్యమానె మం
దులకు మునీంద్రవంద్య ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౪

చ॥ విసమును మేసితీవపది ♦ వేసములన్ ధరియించితీవె సా
గ్రసమున బుట్టితీవె కన ♦ రాని పథంబునను౦టితీవె రా
క్షసులను ద్రుంచితీవె త్రిద ♦ శాలయవాసుల బ్రోచితీవె నా
దొసగులబాపనీవె ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౫

చ॥ సురులకు పెద్దయౌ యజుడు ♦ సుప్తిని జెందినవేళ సోమకా
సురుడును వేదముల్గొనియు ♦ చోరకృతంబున నబ్ధిలోపలన్
బరువిడుచుండ వానిగని ♦ బట్టివధింపగ మీనమైతి వం
దురు నినుభక్తులెల్ల ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౬

చ॥ కమఠమవైరమారమణ ♦ కవ్వపు కొండను మూపునందు న
న్నమరులు దైత్యులున్ గొలువ ♦ నబ్ధిమునుంగక దాల్చినిల్పు నో
స్సుమశరనాథ పూజమఘ ♦ సూదన నిన్నుసదామది న్భజిం
తు మునిమనాబ్జభృంగ ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౭

చ॥ నలువ భజింపనీవతని ♦ నాసికమం దుదయించిపందివై
జలములజొచ్చి భూమిగని ♦ జాగ్రతతో గొనిరాగదైత్యుడు
న్నిలునిలుమంచు పోరదుగ ♦ నీపలు గొమ్మునవాని జెండియున్
తొలివతెధాత్రినిల్పు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౮

చ॥ తనయుని గాంచినోతులువ ♦ దైవముజూపర యంచు స్తంభమున్
తనయరచేత మోదగను ♦ తప్పక నీవటు నారసింహ రూ
పున గనబడ్డహోమకశి ♦ పుండును వైకొనవానిబట్టుకన్
దునిమి సురాళిబ్రోచు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౯

ఉ॥ నేరము లేసిదైత్యుబలి ♦ నిన్గని వాసవుడోర్వలేక యో
పోరొనరించి యంచనగ ♦ పొట్టితనంబను వామనుండవై
మూరడు గుజ్జరన్యడిగి ♦ మూడు జగంబులనాక్రమించు నిన్
దోరపు భక్తిగొల్తు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౨౦

చ ఇరువది యొక్కమారుధర ♦ ణీతల మాతయు మారుబెట్టుకన్
తిరుగుచు తండ్రికై నపగ ♦ దీర్పఁగలంచియు భార్గవుండవై
కరమున గొడ్డలుఁన్ దునిమి ♦ గట్టవె చెట్లు త్రి[illegible]ష్టపంబుకున్
దొరల శిరంబులెల్ల ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౧

చ॥ జనకుని యింటవిల్విరచి ♦ జానకిదోకొని లక్ష్మణుండు రా
ననమునకేగ రావణుడు ♦ వచ్చియు సీతనుగొంచు బోవగన్
వనచరులెల్ల సభ్ధిపయి ♦ వారధి గట్టగలంకజొచ్చియున్
దునిమితిగాదె వాని ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౧౨

ఉ॥ తాటకి గోటమీటియును § తాపసియాగముగాచి రాతిగా
బాటనుబడ్డ గౌతముని § భార్యను నీపదతాడనంబునన్
బోటిగజేసి నిల్పితివి § భోగిశయానన నెవ్వరేని నీ
తోటిగ సాటిరారు ఖర § దూషణ మర్దన యో జనార్దన. ౧౩

చ॥ భరతు డరణ్యమొచ్చి కడు § భక్తిగొ। మ్రొక్కి యిదేమిటన్నయా
దొరవగు నీవయోధ్యకన § దుష్ట నిశాటుల కండ కాటవిన్
బొరిగొనివత్తు నీవిపుడు § బొమ్మని పాదుకలిచ్చి పంపు వో
దురితహరా భజింతు ఖర * దూషణ మర్దన యోజనార్దన. ౧౪

చ॥ సురనుత దండకాటవిని § శూర్పణఖన్గని ముక్కు చెవ్వులున్
కరకరగోయ లక్ష్మణున § కాజ్ఞ యొసంగి పసిండిఛాయ తో
పరుగిడివచ్చు లేడిగని § పట్టుక తెమ్మని కాంత వేడగా
దొరుక దటంచు దృంచు ఖర § దూషణ మర్దన యో జనార్దన. ౧౫

చ॥ బిరబిర వచ్చిరాఘువ వి। భీషణు డన్నరణాంబటన్న నీ
వరమున లేక నాతని భ। యంబును బాప సిరంబుపైన నీ
కరమిడి లేవ నెత్తి దశ। కంఠునిద్రుంచియు లంకకంతకున్
ధొరయగు నట్లుజేయు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౧౬

చ॥ వనచరు లెల్లగూడికొని । వారధి గట్టగగట్లచెట్లనున్
గొనిపరుగెత్తి రాగనియు । గోరికతో నొకను డ్తసెక తం
బున బొరలాడివచ్చి గడు । ప్రేనికతో డను రాల్చుచుండినం
దున గణించలేదె ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౨౭

చ। చిలుకల కొల్కి యొక్క తెయు । శ్రీరఘురామ యటంచుపెంపుడున్
చిలుకను బిల్చుచుండగను । శీఘ్రమె మోక్షమొసంగినావు నీ
పలుకులహర్ని శాదులను । బల్కుచునుండెదనాదుపాపముల్
తొలగను ద్రోలుమయ్య ఖర । దూషణ మర్దన యోజనార్దన:౨౮

చ॥ కడపటి చుక్క పేరుగల । కాంతకు నాథుడనంగ రోహిణీ
పడతికి నందనుండవయి । పాపరు లెల్లరు సజ్జనాళికిన్
చెడుగులొనర్ప నాగటిని । చేధరియించుక సంహరిస్తి నం
దుడు సహాబాసనంగ ఖర । దూషణ మర్దన యోజనార్దన. ౨౯

ఉ॥ రాముడ నన్ననున్నరశు । రాముడనం బలరాముడన్న యా
రామ మనోహరుండనిన । రాక్షసనాశకు డన్న నొక్కటే
నామమటంచు నేనిపుడు । నమ్మితి బ్రోవను నీవుచేత కా
దో మరియాదలేదో ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౩౦

చ॥ నరసఖ నీవు దేవకికి § నష్టమ గర్భమునందు బుట్టియున్
చెర విడిపింపమాతులుని § జెండియు నీవిరునాల్గుకన్యలన్
పరిణయమై ధరాభరము § బాపిన యోవసుదేవపుత్ర నా
దురితము లెల్ల బాపు ఖర § దూషణ మర్దన యో జనార్దన. ౩౧

ఉ॥ పుట్టియు పుట్టకన్నపుడె § పూతన స్తన్యముగ్రోలి ప్రాణముల్
గుట్టుకు మంచుబ్రమింగి సుడి § గొట్టగు రక్కసుబట్టిగొట్టి నీ
పొట్టను బెట్టికొంటివట § పోరుజయించెదమంచు దైత్యులం
దొట్టిగ వ్యర్థులైరి ఖర § దూషణ మర్దన యో జనార్దన. ౩౨

చ॥ బకమును బట్టిచంపితివి § బాడిగ రూపముబూనిరాక్షసుం
డాక దరుదేరదృంచితి మ § హోరగరూపుని మట్టుబెట్టి తా
ళక వనమందుగాడిదెఫ § లంబుల నెవ్వరికివ్వకున్న యం
దుకు దునుమాడితీవు ఖర § దూషణ మర్దన యో జనార్దన 33

ఉ॥ నీతోనటించు బాలకులు § నీవయి కొండెములాడనప్పు డా
మాతయు నిన్నుగాంచియును § మన్నను మెక్కితెదొంగకృష్ణు డా
జూతము రారయంచనగ జూపవె § లోకములెల్ల నోట ఖ
ద్యోతను నేత్రనీవు ఖర § దూషణ మర్దన యో జనార్దన. 3౪

ఉ॥ నీవు జనించయాదవులు § నిండ్లనుపీడియుకంసుబాధకై
యావుల బాడ్డదోలుకొని § యాలును పిల్లలతోడవచ్చి బృం
దావనమందు నిల్వగ ము § దంబున గోవులగాచినావు నం
ద్రో వసుదేవపుత్ర ఖర § దూషణ మర్దన యో జనార్దన. 3౫

ఉ॥ అల్లరి జేయునీతడని ౹ నారదిమాటలు విన్న వెన్క నీ
తల్లియు తప్పగాంచి ఘన ౹ త్రాళ్ళను గూర్చిక రోటగట్టినన్
గొల్లలు జూడమద్దులను ౹ గొబ్బున శాపమువీడద్రొబ్బియున్
దొల్లిటి రూపుజూపు ఖర ౹ దూషణ మర్దన యో జనార్దన. ౩౬

ఉ॥ గోపిక లెల్లగూడిరిను ౹ గౌరివ్రతంబొనరింపవారిలో
దాపున దేల మాకనుచు ౹ దాపున వల్వలువీడజూచి నీ
వోపికతోడ మెల్లగను ౹ వొంగి లతాదులచాటుకొచ్చియున్
దోపుడు దోయలేదె ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౩౭

ఉ॥ తూరుపు రేడు యాదవుల ౹ తో నిజవైరముబూన రాళ్ళ తో
జేరిన వానరాగ గిరి ♦ చేతధరించుకనిల్చి పిల్చి మీ
వారితో గోపిగోపకులు ౹ వర్ష మడంగెడుదాక నిల్వ వే
దూరము పారజూడ ఖర ౹ దూషణ మర్దన యోజనార్దన. ౩౮

ఉ॥ నీరున నుంటివీవు మరి । నిక్కము జూతమటంచునప్పు డ
క్రూరుడు గడ్డ కెక్కగను । గూర్చొనియుంటి రథంబుపైన నీ
గారడి చేష్టలెవ్వరికి । గల్గు మురాంతక నన్ను నెప్పుడున్
దూరము చేయకయ్య ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౩౯

ఉ॥ వుంటివి తల్లప్రక్కల నే । వున్నటులుండియు గొల్లలిండ్ల లో
నుంటివి కంటివామిసిమి । నుండెడు చోటులవారుజూడకన్
తింటివి యుత్తకుండలను । తీసియు వేరొకరింటవేసితా
తుంటెరివయ్య నీవు ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౪౦

ఉ॥ అడవికి గొల్లపిల్లలతొ । ఆవులమేపగబోవ నన్నమున్
పుడమి పురాంగనల్పతులు । పోవలదన్నను బారివచ్చి నీ
కడుపును నిండబెట్టిరట । కంజదళాక్షుడటంచు భర్తలున్
దుడుకులుమానివేడ ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౪౧

ఉ॥ మంకుతనంబదేల నయ । మానుము మానుముకృష్ణకృష్ణ నా
వంకకు బోకుపోకుమను । వారగు పిల్లలజూచినవ్వియున్
జంకకుడంచు కాళియుని । జాడలగాంచెగ నంచుమద్గునన్
ద్రుంకవె వృత్తుమెక్కి ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౪౨

చ॥ చినిగిన గుడ్డకొంగున కు । చేలుడు పుచ్చినతండులంబులన్
గొని నినుజూడరాగ నవి । కోరికతోడభుజించి లోకముల్
గనుగొన సర్వసంపదలు । గల్గగజేయవె నీకుభ క్తులం
దున బహుప్రీతిజూడ ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౪౩

చ॥ విదురుని యింటప్రీతిగను । విందొనరింపవె నెంగిలంచు దా
మది దలపోయకన్నబరి । మంచిఫలంబు లొసంగమెక్క వే
సుదతులు జూడకుండగను । చోరుడవై పెరుగారగింపవే
తుదకును గొల్లలిండ్ల ఖర । దూషణ మర్దనయో జనార్దన. ౪౪

ఉ॥ దేవనదీతనూజుడును । దేహము బాసెటివేళ లోపల
నీవు పరాత్పరుండయిన । సారథి యాయవటంచు నాత్మలో
భావమునిల్పి చూచి కడు । భద్రపదంబును జెందలేదె నా
త్రోవయొనర్పనాకు ఖర । దూషణ మర్దన మో జనార్దన. ౪౫

ఉ॥ క్రూరులు కౌరవాధములు । కుంతి తనూజులరాణినీడ్చియున్
చీరలువీడ జూడగను । శ్రీరమనాథ ననాథనైతి నా
కోరిక దీర్పుమంచనగ । కోకలొసంగవెయాజ్ఞ సేనికిన్
దూరమునుండి గూడ ఖర । దూషణ మర్దన మో జనార్దన. ౪౬

చ॥ కురుకుల మంతరింతుననుచు । కోపముతో డను ద్రోణుబిడ్డడున్
విరటుని పుత్రిగర్భమును । పీడ శరంబాకజేయ నామెయున్
శరణము కృష్ణకృష్ణయన । చక్రము నడ్డిడివిప్పబాణమున్
దొరగుటజేయలేదె ఖర । దూషణ మర్దన మో జనార్దన. ౪౭

చ॥ సురనది సూనుఁ బ్రేటులకు ౹ సృక్కియు చక్రముచేధరించు క
న్నరడముడిగ్గితొందర తో ౹ నాగ్రహమొందుచు బారివచ్చియున్
తరుగుదు కుత్తుకన్ననియు ౹ తాళగలేదె ప్రతిజ్ఞనెంచి నిం
దురునిసుతుండువేడ ఖర ౹ దూషణ మర్దన యో జనార్దన. ౪౮

ఉ చేడియ నీపయున్భ్రమసి ♦ చెప్పి పురోహితునంపప్రీతితో
నేడెప్రమాణమయ్యె దను ♦ నేనటువచ్చెద కాంతదెచ్చెదన్
వాడి శరంబులేసెదను ♦ వైరులగూల్చెద నన్ననన్నయున్
తోడయిరాడె నీకు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౪౯

చ॥ రజకుని గాంచి గొల్లడను ♦ రాజున కల్లుడనుమేలగున్
సుజనుడవన్న కట్టుకొన ♦ సుందర చేలములిమ్మటన్న నీ
భుజబల మున్నెరుంగకయె ♦ బొమ్మనితిట్టినవాని బట్టి ముం
దు జముని జేరబంపు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౫౦

ఉ॥ కవ్వడి పుణ్యభూమిగల ♦ కౌరవసేనను కండ్లజూచి యు
న్నెవ్వరితోడ బోరుదిక ♦ నెచ్చట గాంచినబంధువర్గ మే
నొవ్వగ నేయజాలహరి ♦ నొల్లను యుద్ధమటన్న మెల్లనన్
దువ్వియు గీతఁజెల్పు గిర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౫౧

చ॥ దినమణి పుత్రుఁడొచ్చి తొలి ♦ దిక్పతి పుత్రునిజంపఁబోవు మో
దినకుల వంశయంచనగ ♦ నింద్ర తనూభవుద్రుంచిపిమ్మటన్
దినమణి పుత్రుజంపితొలి ♦ దిక్పతిపుత్రుని బ్రోవనాజి యుం
దునసరుసార దైతి ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౫౨

ఉ॥ నీయవతార ముల్మది గ ♦ ణింపగ శక్యమెనన్ని రూపులన్
బాయక నుందువంచుశృతి ♦ భావము గోచరమైచునుండ నీ
మాయ దరింపనెట్లగు న ♦ మానుష విగ్రహానన్ను బ్రోవు మో
తోయజనాభశౌరి ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౫౩

ఉ॥ వేసము లెన్నొ దాల్చియును । వేల్పులు పేదనిశాచరావళిన్
మోసముచేత ద్రుంచియును । మోక్షమొసంగగ నీదుపజ్జ
వాసముజేయ నిల్తువట । వారిజలోచన నన్నుగావవే
దోసిలియొగ్గి గొల్తు ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౫౮

ఉ॥ అక్కడ నిక్కడంచునిను । నారయనేటికి భక్తబృంద ము
న్నెక్కడ గాంచనక్కడనె । నేర్పడు శ్రీహరియంచు తొల్లి నీ
మక్కువ భక్తుడాడెనరి । మర్దన నట్లగునీవునిప్పు డిం
దొక్కట లేవనాకు ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౫౯

ఉ. రూపము లేదు నీకును ని । రూపణజేయగ నన్నిరూపులన్
జూపదు చుంటివీవు వన । జోదర చిన్మయ శ్రీనివాస యో
తాపస వంద్య భక్త వర । దా బహుచిత్రము నీచరిత్రమున్
దోప దదేరికైన ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౬౦

చ॥ కమలదళాక్షకృష్ణహరి । కాంచనచేల ధరాధరార్చి తా
కమల ప్రియాదయాళో నర । కాసురభంజన భక్తరంజనా
విమల చరిత్ర వేదనుత । విష్ణు వికుంఠ విశాలరూప జే
తుము ప్రియుండ పూజ ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౫౭

చ॥ మనమున నేనునీభజన । మానను శ్రీహరినీవు వెంకటా
ద్రిని వసియించి యీయుగము । దీనజనావళి బ్రోవ కంకణం
బును కుడిచేధరించితట । భోగిశయానన నట్టిరూపమిం
దును కనులారగంటి ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౫౮

ఉ॥ కాయజు తండ్రినిన్నుసన ♦ కాదుల చంచలయోగులౌట నా
రాయణ యన్ననారద ప ♦ రాశరవ్యాస శు కాంబరీషులున్,
బాయని భక్తిగొల్తురట ♦ భానుకులాభరణ ప్రదీప తా
తోయద వాసివౌట ఖర ♦ దూషణ మర్దన యోజనార్దన. ౫౯

ఉ॥ క్రూరుడ జామిళుండు తన ♦ కూరిపట్టిని నీదుపేరు చే
రారయటంచు బిల్వనను ♦ రాగముతోడను నీదుమూతలన్
బోరనబిల్చి తొందరగ ♦ బొమ్మని పంచి కృతాంతుదూతలన్
దూరముజేయలేదె ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౬౦

ఉ॥ నాగము వేయియబ్దములు ♦ నక్రముతోడనుబోరియోడి నా
కేగతియంచు జ్ఞానమున ♦ కేశవ మూలముకుందమాధవా
నాగతినీవె రమ్మనగ ♦ నప్పుడె నక్రముద్రుంపచక్రమెం
తో గరుణించిపంపు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౬౧

చ॥ పలికితి పక్షివాహనుని ♦ పల్కులె పల్కులటంచు భక్తితో
గొలిచితి గోకులాభరణు ♦ గొల్చుటె గొల్చుటటంచు గోర్కెతో
పిలిచితి పీతచేలధరు ♦ పిల్పులె పిల్పులటంచు ప్రీతితో
లగెద వేలనయ్య ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౬౨.

చ॥ గురువుల గాంచితారకము ♦ గుర్తుగ్రహించి పఠించిసజ్జనుల్
పరమును గాంచుచుందురను ♦ పల్కులువింటి పరాత్పరుండె పో
గురుడనియంటి కంటినొక ♦ గోప్యము వేటనె వేడుకొంటి నా
ధారవగు మంటినయ్య ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౬౩.

ఉ॥ తారక మంత్రముంజదువు ♦ తత్వ వివేకులయందు నాకృప
నేరుపుతోడ జూపుదని ♦ నీవువచింపగ లేదె కేశవా
యారసితేనుతారకము ♦ నన్నిట నిష్టనుజూపినాను నీ
దూరము కోర్వలేను ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౬౪

చ॥ తనువిది రోతయంటి హరి ♦ తారక రూపుడవే యనంటి నా
మనమునిల్వుమంటి గురు ♦ మంత్రప్రభావముగంటి శౌరి నా
జనకుడవీవెనంటి మరు ♦ జన్మకు పాత్రునిజేయకంటి నం
దుని వరపుత్రయంటి ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౬౫

ఉ॥ దేహ మశాశ్వతంబనుచు ♦ దేశికవర్యుడు దెల్ప వింటి నా౦
పాహిముకుంద యోపతిత ♦ పావన నామపరాత్పరాచ్యుతా
మోహవిముక్తిగంటి నిను ♦ మోక్షముకై గొనియాడుచుంటి నన్
ద్రోహినిజేయకంటి ఖర ♦ దూషణ మర్దన శ్రీ జనార్దన ౬౬

ఉ॥ నోటను కోటిమంత్రముల ♦ నొప్పుగ బల్కిన నేమిసార్థకం
బేటనుమాన్యముండినను ♦ నెంత ఫలంబొనదంతయేయగున్
పాటిగ సద్గురూత్తముల ♦ పాలనుజేరి పరంబుగాంచి నీ
తోటిరమించ ముక్తి ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౬౭.

ఉ॥ కొందరు పంచముద్రలను ♦ కోరికతో డనునిద్ర చూతురిం
కొందరో ముద్రభావములి ♦ కొంగులకంచని వీడజూతురున్
కొందరు మాత్రమేలయని ♦ కోర్కెలడంచియు నిన్ను జెందగన్
తొందరజేతురయ్య ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౬౮

చ: కలుపట దృష్టిబోనడచి § వేదహితంబుగ హంసలోపటన్
నిలిపియు బ్రంహమున్గలసి § నిశ్చలయోగముగాంచ మోక్షమున్
గలుగునుగాని వాక్కులును § గల్గ ప్రయోజనమేమిదీనికిన్
తొలుతదిసాంఖ్యమండ్రు ఖర § దూషణ మర్దన యో జనార్దన౧౯

ఉ. యోగము యోగమంద్రిలన § యోగ్యులు కొందరుదానియర్థము
బాగుగ జూడతేటపడు § భావము జీవము రెండు నొక్క చో
లాగున నిల్పగాజె ఋషు § లందరు బ్రంహముగాంచి రట్టి దే
దో గమనింపుమయ్య ఖర § దూషణ మర్దన యో జనార్దన ౨౦.

చ ప్రునరపిజన్మలేదు మణి § పూరక చక్రమునందుబుట్టు హం
సనుగని వెంటనంటి సహ ♦ స్రారముదాటియు బాహ్యకుంభకం
బునుగలిగించి లోజూనిపి ♦ బొడ్డునవిల్పి లయింపజేసి నం
దున చిదిచిద్విలాస ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౨౧.

చ॥ నిలకడచేతచూపులను ♦ నిశ్చలమానసమందు జొన్పియున్
తలపుల నెల్లద్రుంచి పర ♦ తత్వముగాంచు వివేకియొక్క డే
కలియు పరంబునాతడిక ♦ కల్పములైన భవంబుజెంద కం
దులనె వసించునయ్య ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౨౨.

ఉ॥ తారక మేదొ చూడకయె ♦ తత్వవివేకులుకొందరన్న యా
పేరును విన్నవారలయి ♦ ప్రేలుదు రెందరో దానవారికిన్
దీరదదేమి మబ్బునను ♦ దీపములేకయె దానిపేరునన్
దూరినవెల్తురౌనె ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౨౩

చ॥ ఇరువదియొక్కవేయి పరి ♦ కింపగ పైనొకయారునూర్లు నున్
దిరుగుచునుందు వీవు ప్రతి ♦ దేహులయందును దేహిరూపివై
నరులదిగానలేక గురు ♦ నమ్మక గిట్టుచుపుట్టుచుండిరన్
వారుకుదేవారికీవు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౨౪

ఉ॥ జీవుఁడె దేవుఁడం డ్రయిన ♦ జేసిన కర్మములెల్ల బద్ధుఁడౌ
దేవుఁడటే తలంప మన ♦ దేహము బాసినకాలకింకరుల్
జీవునిగాంచ బోరె తగు ♦ శిక్షవిధింపరె జీవదేవులన్
త్రోవయు వేరుగారె ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౭౫

చ॥ జననమునొంది ... ♦ జాగ్రత చేయక సద్గురూత్తములన్
కనుగొని ... ర్గమున ♦ కల్మషమానసుఁడయ్యె వీనులన్
వినుకొని రా... యోగయన ♦ నింతినిగూడీనవాడు సిందునం
దున సుఖమందునయ్యె ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౭౬

చ॥ గురుఁడు నరుండటన్న కుల ♦ గోత్రము లెన్నినబుద్ధిహీనుఁడు
న్నరయఁగలేడు నిక్కమము ♦ నాతఁడె దేవుఁడు దేవదేవుఁడున్
పరుఁడు నిరామయుండు పర ♦ మాత్ముఁడటంచనిగొల్చువానికిన్
దొరకునుసత్పథంబు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౭౭

ఉ. దేవుడు దేవుడండ్రు దగ ♦ దేశికవర్యులకన్న వేరె నే
దేవుడు లేడు లేడనుచు ♦ దేశము లన్నిటజాటిచెప్పెదన్
గావున కామక్రోధగుణ ♦ గర్వమడంచక సద్గురుండు నే
త్రోవనునబ్బడయ్య ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన. ౨౮

ఉ॥ హంసమవై సమస్తమున ॥ నాడుచునున్నను ప్రాణులెల్ల నో
కంసవిరోధి నిన్గనక ॥ కాలుని కిటికి బోవవారు బల్
హింసల బెట్టుచుందు రన ॥ వింటిని వీనులగాన నిన్భజిం
తు సదయాత్మరామ ఖర ॥ దూషణ మర్దన యో ౼నార్దన. ౨౯

ఉ॥ ఆసవ మందుప్రీతిగల ॥ ఆత్మవివేకులు కామక్రోధ ము
న్వాసము కైన బొందిన ॥ వింటి గురూత్తముడీవెయంట నే
వాసన ప్రీతిగంటిహరి ॥ దాసులకెల్లనుదాసునంటి నా
దోసముబాపుమంటి ఖర ॥ దూషణ మర్దన యో ౼నారన. ౩౦

చ॥ భజనలు జేయపాటలను । బాడగ నేర్చిన నెల్లవిద్యలన్
సుజనులమంచు పాత్రముల । జూచిపఠించియు పల్కనేర్చి న
న్నిజమగు సాంఖ్యమబ్బదని । నేరకయుండిన మానవాళి కెం
దు జనినలేదు ముక్తి ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౮౧

చ॥ హరి గుడికేగుచున్నతని । యాకృతిగాంచుచు ఘంటగొట్టుచున్
సిరమును వంచిమ్రొక్కుచును । సిష్టత తోడప్రదక్షిణంబులన్
దిరుగుచు గొల్చువారలకు । దీరని సంచితముల్నశించియుః
దొరుకును జన్మముందు ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౮౨

ఉ॥ కష్ట సుఖంబులున్నొకటి । గాదలపోయుచు గేస్తుడై సదా
యిష్టముచేత సత్కథలు । వీనులవింటు భవాబ్ధిదాటుగ
న్నష్టములేని మీస్మరణ । నమ్మిస్మరించెదు సజ్జనుండికన్
దుష్టులనమ్మబోడు ఖర । దూషణ మర్దన యో జనార్దన ౮౩

ఉ॥ కావర మెచ్చియున్నతర ‡ కాంతలగూడి రమింపనెంచియుఙ
వావి యొకింతలేకపుడు ‡ వారిలొనెందరొ లోకమందునన్
భావజుడేయు పుష్పముల ‡ బాణపుదెబ్బకు భగ్నచిత్తులై
త్రోవయుగానరెరి ఖర ‡ దూషణ మర్దన యో జనార్దన ౮౪

ఉ॥ కామ సుఖాభిలాషులయి ♦ కన్నులుగానక కొందరయ్యలో
పామకు లేమనందు రన ♦ పాపము పుణ్యములేవి లేవు నీ
భూమిని జచ్చువారలిక ♦ బుట్టరటందురు జూడునిక్క మెం
తోమరి కల్లయెంతొ ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౮౫

చ॥ వనముననున్నగాని పుర ♦ వాసముజేసినగాని మానసం
బున గురుమంత్రమున్నిలుప ♦ బోలనివారలు నిన్నుగాంచ లే
కను చెడుచుందురయ్య ♦ నదిగాంచెడుధన్యులు నెల్లవేళలం
దున నినుగందురయ్య ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౮౬

ఉ॥ దక్కుణ మేలుసామియును ♦ దప్పక మాయనుగప్పియాయువుఁ
తక్కువజేసిపోవునట ♦ తండ్రిత్రోసాత్యముగొంచునిత్యమున్
మక్కువ చేతమానవులు ♦ మాయకులోబడి నీసుకర్మలం
దొక్కటిజేయరైరి ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౮౭

చ॥ నడివడిలేక శాస్త్రవచ ॥ నంబులు పాఠము బెట్టినేర్చుకఁ
నుడువులు పెక్కుగానుడివి ॥ నుర్విజనంబులు తమ్ము మెచ్చగఁ
కడువడి సంచరించు కలి ॥ కాలపు దుష్టులునింద్రియాది దుం
దుడుకు లడంచలేరు ఖర ॥ దూషణ మర్దన యో జనార్దన ౮౮

ఉ॥ మందుడనంటి వెంకటర ॥ మారమణా యనియంటినిన్ను నే
నిందునగంటి మానవుడ ॥ నెందున నైనను శ్రేష్ఠమంటి గో
విందుడవీవెనంటి నర ॥ విందదళాక్ష విదేహము క్రికిఁ
త్రొంధరజెందుచుంటి ఖర ॥ దూషణ మర్దన యో జనార్దన ౮౯

ఉ॥ నమ్మితి నిన్మనంబునను । నాపయి నీదుకృపారసంబు నుఁ
జిమ్మగ జేయు భక్తజన । జీవన చిన్మయచిత్స్వరూప నీఁ
బొమ్మలమధ్య సృష్టినిడి । బోకలడంచియు గల్గువాకిళుల్
తొమ్మిదిమూసి జూతు ఖర । దూషణ మర్దన యో జనార్దన ౯౦

ఉ॥ మాయకు దాసునంటి నిను । మానసమందున నిల్పుకొంటి యీ
కాయము నమ్మనంటి పర । కాంతల కెల్లను దండమంటి నీఁ
బాయక నుందునంటి యమ । బాధల కెప్పుడు జిక్కనంటి నఁ
త్రోయక గడ్డనంటి ఖర । దూషణ మర్దన యో జనార్దన ౯౧

ఉ॥ మంగళ దేవిభర్తకును । మాయుధునాయన నారసింహ మా
తంగము బ్రోచినయ్య వసు । ధాసుతు సంహార వాసుదేవ నీ
మంగళ హారతిచ్చుటకు । మాన్యములిచ్చిరి నాకు నీకు జే
తుంగద బిందెసేవ ఖర । దూషణ మర్దన యో జనార్దన ౯౨

చ॥ అడిగెద నొక్కమాటవిను । నంబుధి శాయినసేకయోనుల౯
బడిబడిపుట్టిపుట్టి జవా । బాధలగుంది భయంబుజెందియు౯
కడపటమానవుండ నయి । గంటిని మిమ్ములనిప్పుడై నను౯
దుడుతువలేదలెక్క ఖర । దూషణ మర్దన యో జనార్దన ౯౩

ఉ॥ యోగము గన్ననాగురుడు । యోగసమాధినిమానిపిల్చి యే
యాగము యోగమేలసుత । యంత్రముగల్గిన మంత్రమొక్కటే
భాగవతంబటన్న కడు । భక్తితొ నోటపఠించితింత కెం
తొకనుగొంటినయ్య ఖర । దూషణ మర్దన యో జనార్దన ౯౪

చ కనుగొనుమయ్య యీకవిత । గల్గుక్రమంబిక జెప్ప దెట్లన౯
దిన మొకరెండుపద్యములు । దించక పెంచకనేకరీతిగ
న్మనసును బెట్టి యేబది ది । నంబులుదప్పక జెప్పి రాత్రులం
దున శయనింతుగాదె ఖర । దూషణ మర్దన యో జనార్దన ౯౫

ఉ॥ చంపకమాలనుత్పలము । గంటగమాలికలల్లి నీమెడ
న్నింపుఘటింపవేసితిని । నిప్పుడు నీటనొపాలయందునో
ముంపుము నన్ను లేదయిక । ముందుజనింపని యట్టిలోకమం
దుంపుమునంతెచాలు ఖర । దూషణ మర్దన యో జనార్దన ౯౬

చ॥ కలిమియుగల్గుచనాకనుచు । గాదు మురాంతకయాలుపిల్లలున్
గలుగనుగాదు కీర్తియును । గల్గుటగాదు మరేమిటన్న నా
కలుగుభవంబుద్ధ్యంచక పి । కల్పితనామశతంబుజెప్పి చే
తులుముకుళించినాడ ఖర । దూషణ మర్దన యో జనార్దన. ౯౭

చ॥ కవనముజెప్పబూని శత । కంబునువ్రాసితి సీదుపేరునన్
భువిగలపండితోత్తముల । బుద్ధికిరాని పదంబులుండినన్
సవరణజేయలక్షణము । సంగతివ్రాయగవారినెల్లగా
తువు పొసిరుల్మొనంగి ఖర । దూషణ మర్దన యో జనార్దన ౯౮

చ॥ పదిపదులొప్పపద్యములు ♦ బల్కితి మద్గురుమంత్రశక్తిచే
చదువులెఱుంగనేరముగ ♦ శాస్త్రపురాణప్రబంధకావ్యముల్
వాదురగలేదు నోటనిపు ♦ డొచ్చియు రాకనువ్రాయుదీనికిన్
తుద మొదలేమిలేదు ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౯౯

చ॥ సెలవికనాకు యీకవిత ♦ జేయును వ్రాయను నంత్యమెప్పుడున్
గలుగదుగాన వైష్ణవుడ ♦ గార్గ్యపగోత్రుడరంగయార్యునన్
గలిగిన రెండవవాడ ధర ♦ గల్గినకోర్కులదిన్నె వాడనన్
తులిశయనామకుండ ఖర ♦ దూషణ మర్దన యో జనార్దన ౧౦౦

శ్రీయదుపతిదాస శిఖామణియగు శ్రీ [illegible] తిరువడి శిష్టాద్వైత ప్రవక్త
తులసీదాసు విరచితంబైన

శ్రీ జనార్దన శతకము సంపూర్ణము.

ఓం తత్ సత్.